# మనం నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 1 | ఏప్రిల్ | 2026 | పేజీలు 5 | www.manamepaper.com




## మహిళలకు ఉచిత బస్సు పథకం

# సామాజిక భద్రత

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా, బలమైన అడుగు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులో రూ.10వేల కోట్ల ఆదా చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఆర్టీసీ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించున కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.**

సూర్యాపేట మార్చి 31 (మనం ప్రతినిధి) : ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు. 2023 డిసెంబర్లో 9న ప్రారంభమైన ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని, మహిళలు, విద్యార్థులు కలిసి సుమారు రూ 10 వేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు. ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు, విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని చెప్పారు. ఉచిత బస్సు పథకం మహిళలకు

- మిగతా 2లో..







## 2న నిర్వహించే గ్రామ సభలకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 న నిర్వహించే గ్రామ,మున్సిపల్ వార్డు సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గ్రామ, మున్సిపల్ వార్డు సభల నిర్వహణ విషయమై మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.**

నలగొండ -మార్చి 31 (మనం ప్రతినిధి) : అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు ,మండల స్థాయి అధికారులతో ఇదే విషయమై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ గ్రామ,వార్డు సభలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ సభ్యులు, తదితరులు అందర్నీ ఆహ్వానించాలన్నారు. గ్రామ సభలో వివిధ పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల పేర్లన్నీ చదివి వినిపించాలని చెప్పారు. గ్రామసభకు హాజరయ్యే వారి కి అవసరమైన టెంటు, తాగునీరు వంటివి ఏర్పాటు చేయాలని, ఆయా పథకాల కింద లబ్ధిదారులను గుర్తించి వారి ద్వారా వారు పొందిన లబ్ధిపై మాట్లాడించాలన్నారు. గ్రామసభల నిర్వహణ వివరాలన్ని రిపోర్టు రూపంలో డాక్యుమెంటేషన్ చేసి పంపించాలని తెలిపారు. గ్రామ సభలలో భాగంగా ఆయా పథకాల కింద లబ్ధిదారులకు లబ్ధిని కల్పించే పత్రాల పంపిణీ ఏర్పాటు చేసుకోవాలని, గ్రామసభల ను సవ్యంగా నిర్వహించేందుకు తక్షణమే

- మిగతా 2లో..

## మహాలక్ష్మి మహిళల

# ఆర్థిక భద్రతకు పునాది

### బస్సుల్లో ప్రయాణించి సుమారు రూ.10 వేల కోట్ల ఆదా

**ప్రతి మండలానికి మహిళా సంఘాలకు బస్సు**

**మంత్రి సహకారంతో కోటి 50 లక్షలు మంజూరు**

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**



నల్లగొండ-మార్చి 31( మనం ప్రతినిధి) : మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక భద్రతకు పునాది అని 290 కోట్ల మంది మహిళల ఉచిత ప్రయాణంతో పదివేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, నగరపాలక సంస్థ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి లు అన్నారు. మంగళవారం

- మిగతా 2లో..

# నాణ్యతలో రాజీ పడొద్దు

### విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

**తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సామేల్**



తిరుమలగిరి మార్చి 31 (మనం న్యూస్) : తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో నిర్మాణ పనులు జరుగుతున్నాయి ఇంటి గ్రేటెడ్ స్కూల్ పనులను తుంగతుర్తి

- మిగతా 2లో..

# నాణ్యతలో రాజీ పడొద్దు

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే మందుల సామేలు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ నిర్మాణ పనులలో నాణ్యతలలో రాజీ పడకుండా పనులు పూర్తి చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ (సమీకృత పాఠశాల) వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభమైతే ఈ ప్రాంతంలో విద్యావ్యవస్థలోనే ఒక విప్లవత్మకమార్పు వస్తుందని చెప్పారు. వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం నిర్మాణాలను చేపట్టిందని చెప్పారు. కాంట్రాక్టర్లు అధికారులు పనులు వేగంగా జరగడానికి చర్యలు తీసుకొని, భవనాలు నాణ్యతతో నిర్మించడానికి కృషి చేయాలని ఆదేశించారు. పేద విద్యార్థులకు ఒకే చోట అన్ని రకాల వసతులతో కూడిన విద్యను అందించడమే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రధాన ఉద్దేశమన్నారు. ఆధునిక తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆట స్థలాలతో పాఠశాలను తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులన్నీ పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఆయన వెంట జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, స్థానిక సర్పంచ్ భాష మల్ల స్వాతి భాస్కర్, చాగంటి రాములు, దుంపల కృష్ణారెడ్డి, కుంభం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 2న నిర్వహించే గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

మండల స్థాయిలో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు.అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ,వార్డ్ సభలను పకడ్బందీగా నిర్వహించాలని,రాష్ట్రవ్యాప్తంగా ఒకేలా ఉండేలా చూడాలని,జిల్లా మంత్రులు,పార్లమెంట్ సభ్యులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు అందరిని గ్రామ సభలకు పిలవాలని,ప్రభుత్వం ద్వారా వివిధ పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల పేర్లన్నీ చదివి వినిపించాలని, ముఖ్యంగా రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్న బియ్యం,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ జీవిత బీమా, పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకం వంటి వాటన్నిటిపై తెలియజేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆయా శాఖల సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లు,అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్ నాయక్, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జెడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



# మహిళలకు ఉచిత బస్సు పథకం సామాజిక భద్రత

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ఇచ్చిన గొప్ప గౌరవమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు, ఉద్యోగాలు, చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరాలకు ఉపయోగపడు తుందని, ఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకం వల్ల మహిళలు నెలకు సగటున రూ.5,000 వరకు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని, బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం మహాలక్ష్మి ఉచితబస్సులో ప్రతిరోజు ప్రయాణించే మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, ఆర్డీవో వేణు మాధవ రావు, ఆర్టీసీ డిప్యూటీ అర్ఎం సూచరిత, అడిషనల్ డీఆర్డీవో సురేష్, సూర్యాపేట ఆర్టీసీ డిఎం సునీత, కౌన్సిలర్ అరుణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక భద్రతకు పునాది

మొదటి పేజీ తరువాయి



ఆర్ ఎం జాన్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులో పదివేల కోట్ల ఆదా చేసిన సందర్భంగా ప్రయాణించిన మహిళలకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికివారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో మహిళల కు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు.2023 డిసెంబర్లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా జిల్లా స్థాయిలోనే సుమారు రూ.347 కోట్ల వరకు ఆదా జరగడం విశేషమని అన్నారు.ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు, విద్య,ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని వివరించారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధి కి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని,బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని అన్నారు.అదే విధంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళలకు విద్యా శిక్షణ అందించి పరీక్షలు నిర్వహించామని,మహిళల్లో చదువు పట్ల చైతన్యం పెరుగుతుండటం ఆనందకరమని పేర్కొన్నారు.ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని, మహిళా రైతులకు రైతు బీమా, పింఛన్లు వంటి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు.త్వరలో అమలు కానున్న ఇందిరమ్మ బీమా పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.జిల్లా మంత్రి చొరవతో జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.ఆర్టీసీ సదుపాయాల మెరుగుదల కోసం మంత్రి అవసరమైన ప్లాట్‌ఫామ్‌లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు.అనంతరం మహాలక్ష్మి ఉచితబస్సులో ప్రతిరోజు ప్రయాణించే నలుగురు మహిళలను జిల్లా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రయాణికురాలు కల్పన మాట్లాడుతూ,ఉచిత బస్సు పథకం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన గొప్ప గౌరవమని అన్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు,ఉద్యోగాలు,చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు.బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతుందని, ఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి.జిల్లా మహిళా సంక్షేమ అధికారి కృష్ణవేణి ,సిడిపిఓ హరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,డిపో మేనేజర్ రమణ, హుస్సేన్,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# మండల నూతన తహసిల్దారుగా రాజశేఖర్ రెడ్డి

పెన్ పహాడ్ మార్చి 31 (మనం న్యూస్):పెన్ పహాడ్ మండల నూతన తహసిల్దారుగా గుమ్మి రాజశేఖర్ రెడ్డి మంగళవారం పదవి బాధ్యతలను చేపట్టారు ఈయన నల్గొండ డిప్యూటీ తాహసిల్దారుగా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై హుజూర్ నగర్ ఆర్డీవో కార్యాలయానికి డీఏవోగా బదిలీ అయ్యారు అక్కడి నుండి డిప్యూటేషన్పై పెన్ పహాడ్ మండల నూతన తహసీల్దారుగా విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలందరికీ రెవిన్యూ సేవల పరంగా అందుబాటులో ఉండి సేవలందిస్తానని తన విధుల్లో ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు అనంతరం గ్రామ పాలన అధికారులను కార్యాలయ సిబ్బందిని పరిచయం చేసుకున్నారు వారు ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు ఇక్కడ గతంలో ఇంచార్జ్ తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తాహసిల్దార్ దారావత్తు లాలు నాయక్ డిప్యూటేషన్ పై సూర్యాపేట తహసిల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు లాలు నాయక్ ఇప్పటివరకు ప్రతి సమస్యపై కార్యాలయానికి విచ్చేసిన ప్రతి వినియోగదారునికి ఉత్తమ సేవలను అందించారని పలువురు ఆయనను ప్రశంసించారు. సిబ్బందితో స్నేహభావంతో మెలిగేవారని పలువురు సిబ్బంది ఆయనను కొయ్యాడారు.

# కెఆర్ఆర్ విద్యార్థుల క్షేత్ర పర్యటన చారిత్రక కట్టడాల సందర్శన




కోదాడ, మార్చి 31(మనం న్యూస్): స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం అధ్యక్షులు జి సైదులు ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులను క్షేత్ర పర్యటనకు తీసుకెళ్లారు.ఈ పర్యటనలో భాగంగా నేలకొండపల్లిలోని బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించారు. గౌతమ బుద్ధుని కాలంనాటి చారిత్రక విశేషాలను, చరిత్ర గొప్పతనాన్ని తెలుసుకున్నారు. అదేవిధంగా తానీషా ప్రభువుల కాలంలో తాసిల్దార్ గా ఉన్న భక్త రామదాసు మందిరాన్ని,సిద్దార్థ ప్రకృతి యోగా విద్యాలయాన్ని దర్శించారు శాతవాహనులు, ఇక్ష్వాకులు, విష్ణుకుండినుల కాలంనాటి పరిపాలన లో బౌద్ధమతం విలసిల్లిన విధానాన్ని విద్యార్థులకు తెలుసుకునే అవకాశం కలిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా, నిర్మలకుమారి, రాజు, సైదులు, బిఏ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థిని విద్యార్థులు క్షేత్రపర్యటనలో పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా దూడల బిక్షంగౌడ్



చౌటుప్పల్, మార్చి 31(మనం న్యూస్) : భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రారావు చౌటుప్పల్ మండలపరిధిలోని పంతంగి గ్రామానికి చెందిన దూడల బిక్షంగౌడ్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మంగళవారం నియామకం చేశారు. ఈ సందర్భంగా బిక్షంగౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీలో 38 సంవత్సరాల నుండి గ్రామ, మండల, జిల్లాస్థాయిలో అన్ని బాధ్యతలు నిర్వహించానని తెలిపారు. తనను నేడు రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించినందుకు తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసేందుకు కృషిచేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు కృషిచేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# మున్సిపాలిటీలోని ప్రతి వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొగుదాల పావనిరమేశ్‌గౌడ్**

చౌటుప్పల్, మార్చి 31(మనం న్యూస్) : చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రతి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొగుదాల పావనిరమేశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని 19,12 వార్డుల్లో నూతనంగా ఏర్పాటుచేసిన 100 కేవీ ట్రాన్స్ ఫార్మర్‌ను ఛైర్‌పర్సన్ పావని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యంగా గృహిణులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధు-సూదన్ తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. తాను వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన నూతన ట్రాన్స్ ఫార్మర్‌ను మంజూరుచేయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ గోశిక వినయ్‌కుమార్, 12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి, విద్యుత్తుశాఖ ఏఈ సతీశ్‌కుమార్, కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, ఎస్‌కె.జానీబాబు, దేప రాజు, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, కర్నాటి శ్యామ్‌ప్రసాద్, ఉడుగు రమేశ్‌గౌడ్, మలిగె మల్లేశ్, ఇప్ప వెంకటేశ్, వర్కాల రాము, రవితేజ పాల్గొన్నారు.

# ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

**తెలంగాణ ఉద్యమకారుడు బోయ లింగస్వామి**



చౌటుప్పల్, మార్చి 31(మనం న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు బోయ లింగస్వామి కోరారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 250 గజాల చొప్పున ఇంటి స్థలం ఇచ్చి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలన్నారు. పింఛన్లు ఇస్తామన్న హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల్లో రాయితీలు కల్పించాలని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాలంలో అనేక కేసులు, లాఠీదెబ్బలు, జైలు జీవితం సైతం అనుభవించి ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా చాలా నష్టపోయామన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఉద్యమకారులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు.



# ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిశీలించాలి

తుంగతుర్తి : మార్చి 31,( మనం న్యూస్) : ఆశా కార్యకర్తలు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉచిత వైద్యం, నెలకు 18 వేల జీతం ప్రభుత్వం ప్రకటించాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకురాలు జయమ్మ మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలుగా ఆశా కార్యకర్తలు జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ, నిరసన ప్రదక్షిణ చేపట్టినప్పటికీ నేటి వరకు కూడా ప్రభుత్వం సమస్యను పరిష్కరించకపోవడం దారుణమని అన్నారు. చాలీచాలని వేతనాలతో, కరోనా కష్ట కాలంలో ప్రాణాలను తెగించి ఎంతోమంది రోగులను కాపాడి, జీవితంగడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనసుతో స్పందించి ఆశా కార్యకర్తల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాఘవాపురంలో దుర్గమ్మ పండుగకు ఎమ్మెల్యే హాజరు



తిరుమలగిరి, మార్చి 31 (మనం న్యూస్) : తిరుమలగిరి మండల లోని రాఘవాపురం గ్రామంలో దుర్గమ్మ పండుగ వేడుకలను మంగళవారం. భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పండుగకు విచ్చేసి.దుర్గామాత కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గమ్మ పండుగ కేవలం ఒక ధార్మిక కార్యక్రమం మాత్రమే కాదని, అది జాతీయ సంస్కృతికి మరియు సామాజిక సౌహార్ధానికి ప్రతీక అని కొనియాడారు.శాంతి, సఖ్యత అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యాలు కలగాలని దుర్గామాత ను వేడుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పండుగలు జరుపుకోవడం వల్ల మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలు కాపాడబడతాయని తెలిపారు. కులమతాలకు అతీతంగా ఊరంతా ఏకమై పండుగ జరుపుకోవడం సామాజిక సమరస్యానికి నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామంలో జరుగుతున్న పండుగకు ఎమ్మెల్యే రాకతో కోలాహలం నెలకొంది. గ్రామస్తులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ వేడుకలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వై. నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, ఎర్ర యాదగిరి, రాఘవపురం సర్పంచ్ చిరంజీవి, తాటిపాముల సర్పంచ్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# దివీస్‌లో 55వ జాతీయ భద్రత మాసోత్సవ ముగింపు వేడుకలు




చౌటుప్పల్, మార్చి 31(మనం న్యూస్) : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ లాబోరేటరీస్‌లో సోమవారం రాత్రి 55వ జాతీయ భద్రత మాసోత్సవ ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దివీస్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ డీఏస్పీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏ పని చేసినా కూడా సేఫ్టీ అనేది ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు సేఫ్టీని పాటించాలని తెలిపారు. దివీస్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ మాట్లాడుతూ దివీస్ పరిశ్రమలో భద్రత విధానాలు, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. పరిశ్రమలో పనిచేసేటప్పుడు భద్రత పరికరాలు తప్పకుండా ఉపయోగించాలని సూచించారు. జి.బాలకిశోర్ మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై అవగాహనతో పరిశ్రమలో పనిచేయాలని కోరారు. సేఫ్టీ అనేది ఒకరి బాధ్యత కాదు అందరి బాధ్యత అన్నారు. అనంతరం ముఖ్య అతిథులు వర్క్ ప్లేస్ సేఫ్టీ బులెటిన్‌ను విడుదలచేశారు. దివీస్ ఉద్యోగులు ప్రదర్శించిన భద్రత సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్స్ జి.హేమంత్‌కుమార్, పి.శ్రీనివాస్‌రావు, జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, కె.సుబ్బారావు, ఈహెచ్ఎస్ ఏజీఎం ఎన్.సాంబశివరావు, భద్రత అధికారులు కె.ఉమామహేశ్, ఎల్.రంగారావు, ప్రసాద్, ప్రతినిధులు శివప్రసాద్, బి.కిశోర్‌కుమార్, గోపి, శివకృష్ణ, భద్రత సిబ్బంది, కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఆత్మకూరు ఎస్.మార్చి 31 మనం న్యూస్) మండల పరిధిలోని మక్త కొత్తగూడెం గ్రామంలో రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని స్థానికులు తాసిల్దార్ కు సమాచారం ఇవ్వగా మంగళవారం జిపిఓ మక్తకొత్తగూడెంలో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకున్నారు. గ్రామంలో ఇసుక అక్రమ రవాణా ఎంతమంది అధికారులకు చెప్పిన ఆపడం లేదని గ్రామస్తుల ఆరోపించారు. రాత్రివేళ సుమారు 20 ట్రాక్టర్లు జెసిబి లతో ఇసుకను ఏటి నుండి తెచ్చి డంప్ చేసి పగటి పూట మోతే మండలం లోని గ్రామాల కు విక్రయిస్తున్నట్లు స్థానికులు మండల స్థాయి అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్థానిక అధికారులు స్పందించకపోవడంతో జిల్లా స్థాయి అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక తాసిల్దార్ అమిత్ సింగ్ స్థానికులు ఇసుక అక్రమ రవాణాపై సమాచారం ఇవ్వగా తాసిల్దార్ ఆదేశాల మేరకు జిపిఓ సుల్తాన్ పాష మక్తా కొత్తగూడెం గ్రామంలో ఏటి వద్ద బోయిన గణేష్ కు చెందిన ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నాడని ఆ ట్రాక్టర్ ను పోలీస్‌స్టేషన్ కు తెచ్చి కేసు నమోదు చేశామని కలెక్టర్ కు పంపనున్నట్లు తాహసిల్దార్ అమీన్ సింగ్ తెలిపారు.

# ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయునికి డాక్టరేట్



పెన్ పహాడ్ మార్చి 31 (మనం న్యూస్): మండలంలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న సూర్యాపేట పట్టణానికి చెందిన పులిపాటి క్రాంతి కుమార్ కి అరుదైన గౌరవ డాక్టరేట్ దక్కింది జువాలజీ (జంతు శాస్త్రం) లో పిహెచ్. డి ప్రధానం చేసినట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎక్సమినేషన్స్ తెలిపారు క్రాంతికుమార్ జంతు శాస్త్రంలో టెర్మీటిసైడల్ అండ్ బయో కెమికల్ ఆక్టివిటీ ఆఫ్ టెర్పినాయిడ్స్అండ్ ఆల్కలాయిడ్స్ఆన్ఇండియన్ వైట్ టెర్మిట్ ఓడొంటోటర్మెస్ ఒబెసస్ ఇన్ విట్రో,ఇన్ వైవో అండ్ మెకనిస్టిక్ ప్రాపర్టీస్ అనే అంశం మీద డాక్టర్ అప్పా నాగేశ్వరరావు పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథం సమర్పించారు సూర్యాపేట, ఆర్.కె గార్డెన్ కు చెందిన పులిపాటి క్రాంతి కుమార్ సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి, సూర్యాపేటలో పాఠశాలలో ప్రాథమిక విద్య, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి పీజీ ని ఉస్మానియా విశ్వ విద్యాలయం ద్వారా పూర్తి చేశారు ప్రస్తుతం అనాజీపురంలోని ఆదర్శ పాఠశాలలో పిజిటి జువాలజీ ఉపాధ్యాయునిగా, బయాలజీ జిల్లా రిసోర్స్ పర్సన్ గా విధులు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కోడి లింగయ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు క్రాంతి కుమార్ ను అభినందించారు.

# అర్ధరాత్రి మట్టి దోపిడి..!

## మట్టి అక్రమ తవ్వకాలు అడ్డు అదుపు లేదా

### ఇందిరమ్మ ఇండ్ల సాకుతో ఇదేచ్ఛగా అమ్మకాలు



ఆత్మకూరు ఎస్.మార్చి 31 (మనం న్యూస్) మండల పరిధిలోని నెమ్మికల్ పోల్కమ్మకుంట చెరువులో గత మూడు రోజులుగామళ్ళీ యదేచ్చగా చెరువు మట్టి అక్రమ తవ్వకాలు కొనసాగుతున్నట్లు స్థానికులు మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు. గత 15 రోజులుగా పోల్కమ్మకుంట నుండి ఇందిరమ్మ ఇళ్లకు మట్టి తరలిస్తున్నామంటూ చెబుతూ గ్రామానికి చెందిన 15 ట్రాక్టర్లు జెసిబి తో చెరువులో భారీగా తవ్వకాలు చేపట్టి పరిసర ప్రాంతాల్లోని ఫంక్షన్ హాల్ లకు వెంచర్లకు విక్రయిస్తున్నట్లు ఆరోపించారు. గత వారం రోజుల క్రితం అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు చెరువును సందర్శించి నిఘా పెట్టడంతో కొద్ది రోజులు మట్టి అక్రమ తరలింపు ఆపిన ట్రాక్టర్లు మళ్ళీ మూడు రోజులుగా రాత్రి వేళల్లో చెరువు నుండి మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నట్లు ఆరోపించారు. ఇందులో కొందరు అధికారులు మట్టి తవ్వకాల వారి వద్ద ముడుపులు తీసుకొని చూసి చూడనట్లు ఉంటున్నారని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. చెరువుమట్టి తవ్వకాలను సంబంధిత అధికారులు అరికట్టి తవ్వకాలు చేస్తున్న ట్రాక్టర్లు జెసిబిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అనుమతులు లేకుండా చెరువు లిమట్టి తరలిస్తే చర్యలు తప్పవు ఎమ్మార్వో నెమ్మికల్ పోల్కమ్మ కుంటలో అక్రమంగా రాత్రివేళ అనుమతులు లేకుండా చెరువు మట్టి తవ్వకాలు చేపడుతున్న ట్రాక్టర్లు జెసిబిలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తాహసిల్దార్ అమీన్ సింగ్ తెలిపారు.





## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల ముఖ్య కార్యకర్తలు సమావేశం

ఆత్మకూర్ ఎస్ మార్చి 31 మనం న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం గ్రామస్థాయిలో ఉద్యమ బలోపేత నిర్మాణంలో భాగంగా మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ గారి సభాధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాతాకుల రాజన్న మాదిగ ఎంఎస్పి సూర్యపేట జిల్లా అధ్యక్షులు ఏపూరి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా కన్వీనర్ పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణతో పాటు మాదిగ జాతి ఆత్మగౌరవాన్ని సాధించుకోవడమే కాకుండా సమాజంలో ఉన్నటువంటి అట్టడుగు వర్గాల ప్రజల తో పాటు సబ్బండ వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాటం చేసి సాధించిన గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ గారి నాయకత్వం నాయకత్వంలో ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఒక చరిత్ర ఉందని తెలియజేస్తూ భవిష్యత్తు ఉ ద్యమాన్ని ఉద్యమానికి అందరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మండల కమిటీ సమావేశానికి విచ్చేసిన ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, మందకృష్ణ మాదిగ నూతనంగా ఎన్నిక చేసిన ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఏపూరి రాజు మాదిగ ను మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సీనియర్ నాయకులు కనుకుంట్ల వెంకన్న మాదిగ, భద్రాచలం జిల్లా ఇన్చార్జి, ములకలపల్లి రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి గంగరాజు మాదిగ, మండల ఉపాధ్యక్షులు పిడమర్తి ఉమేష్ మాదిగ, ఎడవల్లి కార్తీక్ మాదిగ, పెడమర్తి శీను మాదిగ, ఆర్ఎంపిల విష్ణురాజు మాదిగ మొలకలపల్లి మధు మాదిగ, ఇరుగు యాకన్న మాదిగ, ములకలపల్లి విష్ణు మాదిగ,సాయి మాదిగ, మహేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## వృద్యాప పింఛన్ సెంటర్ వద్ద వసతుల ఏర్పాటు చేసిన చలమల్ల

సంస్థాన్ నారాయణపురం, మార్చ్ 31, మనం న్యూస్: మండల కేంద్రంలోని వృద్యాప పింఛన్ సెంటర్ వద్ద వృద్ధుల కొరకు త్రాగునీటి సౌకర్యం, టెంట్ సౌకర్యమును రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం వసతులు కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెన్షన్ కొరకు వృద్ధులు పడుతున్న ఇబ్బందులను చూసి వృద్ధులకు వసతులు కల్పించినట్లు తెలిపారు. నిరుపేదల కుటుంబాలకు అనునిత్యం అండగా ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ కృషి చేస్తున్నారన్నారు. వృద్ధుల సమస్యను చూసి మానవత్వాన్ని చాటుకున్న చల్లమల్ల కృష్ణారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్ అలీ, చిలువేరు జున్ను, వృద్ధులు తదితరులు ఉన్నారు.






## భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలి

సంస్థాన్ నారాయణపురం, మార్చ్ 31, మనం న్యూస్: భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని అధికారులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీ ఎల్లమ్మ గుడి వద్ద పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్షత అంటరానితనము సామాజిక అసమానతలు, ఎస్సీ కాలనీలో అభివృద్ధి సంక్షేమంపై చర్చించినట్లు తెలిపారు. దళితులు అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ నుండి విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కులాంతర వివాహాలకు ప్రభుత్వం ఆర్థిక సాయంతో పాటు రక్షణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. దళితుల పట్ల ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మందుగుల బాలకృష్ణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జుబేర్, ఎంపీ ఓ వెంకన్న, ఏఎస్ఐ మహేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, సాంఘిక సంక్షేమ వసతి గృహము వార్డెన్ రమాదేవి, యాదగిరి, వలిగొండ యాదయ్య, గుండమల్ల అశోక్, మందుగుల శ్రీనివాస్, వలిగొండ రాములు, గుండమల్ల బలరాం, గంగయ్య, శ్రీనివాసులు, అంజమ్మ, ఇంద్రమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు నేమ్ బోర్డ్ బహుకరణ

పెన్ పహాడ్ మార్చి 31 (మనం న్యూస్): మండలంలోని అనాజిపురం తెలంగాణ ఆదర్శ పాఠశాలకు స్కూల్ నేమ్ బోర్డ్ బహుక రించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కోడి లింగయ్య తెలిపారు మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి మండలంలోని న్యూ బంజారా హిల్స్ తండా గ్రామానికి చెందిన ధారావత్ కవిత రవీందర్ నాయక్ (సర్పంచ్) కుమారుడు దారావత్ తేజస్రూ .5వేల విలువైన స్కూల్ నేమ్ డైరెక్షన్ బోర్డును పాఠశాలకు బహుకరించినట్లు తెలిపారు ఈ బోర్డు ద్వారా వివిధ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు,తల్లిదండ్రులు, సందర్శకులకు తెలంగాణ మోడల్ స్కూల్ అనాజీపురం కు సులభంగా మార్గం తెలియజేయబడుతుందనీ పాఠశాల అభివృద్ధికి, గుర్తింపు పెంపుకు ఎంతో ఉ పయోగం అన్నారు సహకారం అందించిన దారావత్ తేజస్ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సూర్యాపేట మార్చి 31 (మనం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం చేసేటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేసి ప్రజలకు ఈ ప్రభుత్వం అనుసంధానంగా ఉంటూ ప్రజా ప్రభుత్వం పాలనందిస్తుందని ప్రజలకు తెలియ చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి చీఫ్ సెక్రటరీ రామ కృష్ణా రావు, వైద్య, పంచాయతి రాజ్, మున్సిపల్, మైనింగ్ కార్యదర్శులతో ఏప్రిల్ 2వ తేదీన ప్రజాపాలన .. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు తెలియచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీకి వచ్చిన నిధులు వివరించి గ్రామాభివృద్ధికి ఉ పయోగించుకునే వివరాలను తెలియచేయాలన్నారు. ప్రజాపాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని తెలిపారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నామని, క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియచేయాలని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు ప్రజల వద్దకు



తీసుకెళ్లాలని. అలాగే ఇప్పటి వరకు చేసిన కార్యక్రమాలతో పాటు పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్ విద్యార్థుల కు మధ్యాహ్న భోజనం గురించి గ్రామసభల్లో వివరించాలని తెలిపారు. గ్రామసభలకు విధి విధానాలు జారీ చేశామని ఆ ప్రకారం గ్రామ, వార్డు సభలకు ప్రజా ప్రతినిధుల ను ఆహ్వానించాలని తెలిపారు. గ్రామ సభ ప్రారంభానికి. ముందు రాష్ట్ర గీతం అలపించాలని, తదుపరి సీఎం సందేశం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు వినిపించాలని తెలి పారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్తు, వ్యవసాయ బోర్లు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, సన్న బియ్యం తదితర పథకాలపై లబ్ధిదారులతో మాట్లాడించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఉప ముఖ్యమంత్రి కు వివరిస్తూ గ్రామ సభల ద్వారా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి చేరే విధంగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళు _న్నట్లు తెలిపారు. గ్రామ, మున్సిపల్ వార్డు సభల స్పెషల్ ఆఫీసర్లు, ఇతర సీనియర్ అధికారులు గ్రామ పంచాయితీ లలో క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పదకాలను ప్రజల్లోకి చేరే విధంగా ప్రత్యేక ప్రాణాళికతో ముందుకు పోతున్నట్లు వివరించారు. శాఖల వారీగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకొని కొత్తగా ప్రవేశపెడుతున్నపథకలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన లబ్ధిదారుల జాబితాను గ్రామ పంచాయితీలకు పంపించడం జరిగిందని ప్రజా ప్రతినిదుల సహకారంతో ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కే సీతారామారావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ సిఇఓ శిరీష, ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, జిజిహెచ్ సూపరింటెంట్ శ్రవణ్ కుమార్ ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## మహనీయుల ఉత్సవాల నిర్వహణకు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

నల్లగొండ -మార్చ్ 31( మనం ప్రతినిధి) : నల్గొండ:మహనీయుల జయంతి ఉ త్సవాలను వారి స్పూర్తితో నిర్వహించుకునేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ కోరారు.ఏప్రిల్ నెలలో నిర్వహించుకోనున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,జ్యోతిబాపూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతుల నేపథ్యంలో ఏర్పాట్లపై మంగళవారం ఉదయాదిత్య భవన్లో వివిధ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన ముందస్తు సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ జయంతి,అంబేద్కర్ జయంతి లాంటి ఉత్సవాలను గ్రామస్థాయి నుండి మొదలుకొని జిల్లా స్థాయి వరకు నిర్వహించేందుకు సర్క్యులర్ జారీ చేస్తామని తెలిపారు.హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటామని,విద్యార్థులకు మహనీయుల చరిత్రను తెలియజేసేలా సందేశాలు ఏర్పాటు చేస్తామన్నారు.మహనీయుల జయంతి వేడుకల రోజున వివిధ పథకాల కింద లబ్ధిదారులకు వాటి ఫలితాలను ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అవసరమైతే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తామన్నారు.జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమాలకు జిల్లా అధికారులందరూ హాజరయ్యేలా చూడాలని, జయంతుల సందర్భంగా లబ్ధిదారులకు చెక్కులు ఇతర ఆస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని,ఎస్సీ,ఎస్టీల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కోరారు.స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదన కలెక్టర్ కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పి రమేష్, సాంఘిక సంక్షేమ డిడి శశికళ,గృహ నిర్మాణ శాఖ పీడీ రాజకుమార్,జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ్, జెడ్పి సీఈఓ ప్రేమకరణ్ రెడ్డి హాజరు కాగా,విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, సంఘాల ప్రతినిధులు మాట్లాడారు.

## తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడి కి గాయాలు

జాజిరెడ్డిగూడెం, మార్చి 31(మనం న్యూస్) : తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పల్స యాదయ్య రోజు మాదిరిగానే కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కగా ప్రమాద శాత్తు కాలుజారి పడటంతో తీవ్ర గాయాలయ్యాయి ఆయనను వెంటనే సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# కష్టపడి చదువుకోని మంచి ఫలితాలు సాధించాలి

### సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్




పెన్ పహాడ్ మార్చి 31 (మనం న్యూస్): విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని డి.ఎస్.పి ప్రసన్నకుమార్, రూరల్ సిఐ రాజశేఖర్ అన్నారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా పెనపహాడ్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ అవగహనకు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు రోడ్డు భద్రతా నియమాల గురించి అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు విద్యార్థులు సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు ప్రస్తుత సమాజంలో రోడ్డు ప్రమాదాలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని రోడ్డు ప్రమాదాలలో ఎంతో మంది చనిపోతూ కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో పడుతున్నాయని అన్నారు విద్యార్థులు మొదటి నుండే రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని తల్లిదండ్రులను చుట్టుపక్కల ప్రజలను రోడ్డు భద్రతా నియమాలు ప్రమాదాల పట్ల అవగాహన కల్పించాలని కోరారు విద్యార్థులు చదువులో చురుకుగా ఉంటూ నిరంతర సాధన చేస్తే లక్ష్యాలను ఆదుపుచ్చుకోవచ్చని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు ఎస్సై కస్తాల గోపికృష్ణ విద్యార్థులతో మాట్లాడి వారిలో ఆత్మవిశ్వాసం ధైర్యం కల్పించారు లక్ష్యం కోసం నిరంతర సాధన చేయాలని శ్రద్ధతో చదువుకోవాలని సూచించారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకో వాలని, క్రింది స్థాయిలోనే కష్టపడటం అలవాటైతే పై తరగతులకు పోతే సులభతరం అవుతుందని గుర్తు చేశారు… ఈ కార్యక్రమంలో పి.ఈటి జానకి, ఉ పాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## టీఎస్ మేవా -2026 క్యాలెండర్ ఆవిష్కరణ

నలగొండ – మార్చ్ 31, (మనం న్యూస్ ) : జిల్లా కలెక్టర్ కార్యాలయం నల్లగొండ లో సోమవారం టీఎస్ మేవా 2026 క్యాలెండర్ను జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జె.శ్రీనివాస్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), వై. అశోక్ రెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు పూ.అ.భా.) , శ్రీదేవి, రాజస్వ మండలాధికారి, చండూర్ వై. శేఖర్ రెడ్డి, డిఆర్డిఓ ఆధ్వర్యం లో నిర్వహించబడింది. ఇట్టి కార్యక్రమంలో టీఎస్ మేవా జిల్లా గౌరవ అధ్యక్షులు డా. ఏ .ఏ . ఖాన్, జిల్లా అధ్యక్షులు మొయిజ్, సయ్యద్ అలీ, జనరల్ సెక్రటరీ మహ్మద్ మహమూద్, అసోసియేట్ ప్రెసిడెంట్ సయ్యద్ అన్వరుద్దీన్, యండి. అతీక్ అహ్మద్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ, వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎస్.కె. అఫ్జల్ బాబా, అబ్దుల్ హఫీజ్, శ్రీ ఎం.ఏ. గఫార్, శ్రీ ఎం.డి. నజీర్ అలీ, శ్రీ ఎం.డి. అన్వర్ పాషా, యం.డి. ఖాసీం , యండి బషీర్, యస్.కె. హనీఫ్, యం.డి. శాకీర్ అలీ, పర్వీన్ సుల్తానా పాల్గొన్నారు.